

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం

# వై.యస్.ఆర్. పింఛను కానుక



జన సంక్షేమమే జగనన్న ప్రభుత్వ లక్ష్యం...

**అవ్వ, తాతలకు నమస్కారములు, పింఛనుదారులందరికీ శుభాభినందనలు. మీ బిడ్డగా, మీ మనవడిగా మీకు సేవలు చేసే అవకాశాన్ని దేవుడు నాకు ఇచ్చినందుకు కృతజ్ఞతలు.**

అవ్వ తాతలకు నేను ఇచ్చిన హామీ మేరకు ముఖ్యమంత్రిగా ప్రమాణ స్వీకారం చేసిన వెంటనే పింఛను వయోపరిమితిని 65 సంవత్సరాల నుంచి 60 సంవత్సరాలకు తగ్గించడంతో పాటు జనవరి, 2019 లో రూ. 1,000/- ఉన్న పింఛను మొత్తాన్ని రెండింతలుగా రూ. 2,250/-కు పెంచతూ తొలి సంతకం చేశాను. అంతేకాకుండా ఈ పింఛను మొత్తాన్ని విడతల వారీగా రూ. 3,000/-కు పెంచుకుంటూ పోవడం జరుగుతుందని సగర్వంగా తెలియజేస్తున్నాను. అలాగే దివ్యాంగుల పింఛను మొత్తాన్ని రూ. 3,000/-లు, దీర్ఘకాలిక వ్యాధులైన పక్షవాతము, తలసేమియా, కిడ్నీ లాంటి తీవ్ర వ్యాధులతో బాధపడుతున్న వారికి మునుపెన్నడూ లేని విధంగా రూ. 3,000/- నుంచి రూ. 5,000/- మరియు రూ. 10,000/- వరకు పెంచి ఇవ్వడం జరుగుతుందని చెప్పడానికి నేను చాలా సంతోషిస్తున్నాను.

పింఛన్లు ఎలా తొలగించాలనే ఆలోచన చేయకుండా, ఎలా ఇవ్వాలన్న ఆలోచనతో మన ప్రభుత్వం అడుగులు ముందుకు వేస్తుంది. అందులో భాగంగానే, నవశకం కార్యక్రమము ద్వారా అర్హులైన సుమారు 7 లక్షల 38 వేల మందిని గుర్తించి, వారి కుటుంబాలలో ఆనందం నింపేలా జనవరి, 2020 నుండి కొత్త పింఛన్లు మంజూరు చేయడం జరిగినది. మరలా మే 31 నాటికీ వచ్చిన సుమారు 1 లక్ష 20 వేల పింఛన్లు జూన్ నెలలో మంజూరు చేయడమైనది. మన ప్రభుత్వం సుమారు 60 లక్షల పింఛనుదారులకు ప్రతి నెలా రూ. 1451 కోట్లు వారి గడప వద్దకే ప్రతినెలా తొలి రోజు ఉదయాన్నే గ్రామ / వార్డు వాలంటీర్ల ద్వారా పింఛను పంపిణీ చేయడం జరుగుతోంది.

అర్హత ఉన్న ప్రతి ఒక్కరికీ పింఛను ఇవ్వాలన్న ఉద్దేశ్యంతో జూన్ 9, 2020న, పాలనలో ఒక విప్లవాత్మకమైన మార్పుకు నాంది పలుకుతూ, దరఖాస్తు చేసుకొన్న 10 రోజులల్లోనే పింఛను మంజూరు చేసే విధానాన్ని ప్రారంభించాము. ఇక పింఛను దరఖాస్తుల స్వీకరణ, మంజూరు అనేది నిరంతర ప్రక్రియగా కొనసాగుతుందని తెలియజేస్తున్నాను. ప్రస్తుతం వచ్చిన 2.22 లక్షల కొత్త దరఖాస్తులు పరిశీలించి, అర్హులైన వారికి పింఛను మంజూరు చేయడం జరుగుతుంది.

**ఇచ్చిన మాటకు కట్టుబడి అవ్వ తాతలు, అక్క చెల్లెమ్మలందరికీ పింఛన్లు నేరుగా మీ గడప వద్దకే ప్రతి నెలా 1వ తేదీన గ్రామ/ వార్డు వాలంటీర్ల ద్వారా పంపిణీ చేయిస్తూ మీ మనవడుగా, ఆత్మీయ సోదరుడుగా మీ అందరి జీవితాలలో సంతోషం, ఆనందం చూడాలన్నదే మన ప్రభుత్వ ముఖ్య ఉద్దేశ్యమని తెలియజేస్తూ...**

మీ ఆత్మీయ

వైఎస్ జగన్

(వై.యస్. జగన్ మోహన్ రెడ్డి)
ముఖ్యమంత్రి, ఆంధ్రప్రదేశ్

## వై.యస్.ఆర్. పింఛను కానుక మంజూరు ఉత్తర్వులు ముట్టినది

| | |
|---|---|
| పింఛనుదారు పేరు : ............................................. | వై.యస్.ఆర్. పింఛను కానుక ద్వారా |
| గ్రామము : ........................ మండలం : ........................ | ప్రతి నెల రూ. ........................ |
| జిల్లా : ........................ సెల్ ఫోన్ : ........................ | సహాయం అందిస్తున్న మన ముఖ్యమంత్రి జగనన్నకు ధన్యవాదాలు. |
| (గ్రామ/ వార్డు వాలంటీర్ సంతకం) | (లబ్ధిదారుని సంతకం) |